# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 266

పేజీలు : 08 | వెల: రూ.5/-

శుక్రవారం

జూలై 25, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## 27న భూపాలపల్లికి కేటీఆర్

- పార్టీ కార్యాలయంలో స్వాగతం పలుకనున్న నేతలు
- అదే రోజు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ




# ఫీజు కడితేనే.. సర్టిఫికెట్లు

వివరాలు2లో..

నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం ఒక గొప్ప వరం. వారు ఉన్నత చదువులు చదివేందుకు అందివచ్చిన అవకాశం. ప్రభుత్వం అందించిన ఫీజు రీయింబర్స్ మెంట్ తో లక్షలాదిమంది విద్యార్థులు డిగ్రీ, ఇంజినీరింగ్, నర్సింగ్ కోర్సులను పైసా ఖర్చు లేకుండా పూర్తిచేయగలిగారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన ఈ పథకం కొన్ని సంవత్సరాలపాటు సాఫీగానే సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి రోజుల్లో కళాశాలలకు ఫీజు రీయింబర్స్ మెంట్ బిల్లులు చెల్లించడం నిలిపివేసింది. రెండు సంవత్సరాలు పెండింగ్ లోనే పెట్టారు. ఇదే ఒరవడిని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొనసాగించడంతో నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు నిలిచిపోయాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచారు. వారు చదువుతున్న కోర్సును బట్టి వేలల్లో డబ్బులు డిపాజిట్ చేయాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయగానే మీ డిపాజిట్ మొత్తాన్ని మీకు తిరిగి చెల్లిస్తామంటూ హామీ ఇస్తున్నారు. చదువులు పూర్తి అయినప్పటికీ ఫీజు మొత్తం చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ మొండికేస్తున్నారు. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఒరిజినల్ సర్టిఫికెట్లు లేకపోవడంతో ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నామంటూ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి నిరుపేద విద్యార్థులకు అండగా నిలవాలని కోరుతున్నారు.

– వరంగల్ వాయిస్ ప్రతినిధి

- డిపాజిట్ చేయాలంటూ ఒత్తిడి
- బకాయిలు రాగానే తిరిగి ఇచ్చేస్తామంటూ హామీ
- కొన్నేళ్లుగా పెండింగ్ లోనే ఫీజు రీయింబర్స్ మెంట్
- ఒరిజినల్స్ ఇచ్చేందుకు నిరాకరణ
- ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్న విద్యార్థులు



8లో..

## నగరాన్ని ముంచెత్తిన వాన

- భారీ వర్షంతో తీవ్ర ఇబ్బందులు
- లోతట్టు ప్రాంతాల్లో ఇన్ స్పెక్టర్ రమేష్ పర్యటన



8లో..

## లబ్ధిదారులను ఎంపిక చేయండి

- హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్
- అధికారులతో కలెక్టరేట్ సమీక్ష



2లో..

## భద్రకాళి ఆలయానికి పోటెత్తిన జనం

- శ్రావణ శుక్రవారం కావడంతో తరలి వచ్చిన భక్తులు
- కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం



# ఫీజు కడితేనే సర్టిఫికెట్లు

- డిపాజిట్ చేయాలంటూ ఒత్తిడి
- బకాయిలు రాగానే తిరిగి ఇచ్చేస్తామంటూ హామీ
- కొన్నేళ్లుగా పెండింగ్ లోనే ఫీజు రీయింబర్స్ మెంట్
- ఒరిజినల్స్ ఇచ్చేందుకు నిరాకరణ
- ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్న విద్యార్థులు



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విద్యార్థులకు శాపంగా మారుతున్నాయి. గత నాలుగేళ్లుగా ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపులు నిలిపివేయడంతో నిరుపేద విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇస్తామంటూ కళాశాలల యాజమాన్యాలు మొండికేయడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిరుపేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ వస్తుందన్న ఆశతోనే లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులను పూర్తి చేశారు. నాలుగు సంవత్సరాలు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినప్పటికీ సర్టిఫికెట్లు లేకపోవడంతో ఉద్యాగావకాశాలపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.

### రూ.8వేల కోట్ల బకాయిలు..

డిగ్రీ, ఇంజినీరింగ్, నర్సింగ్ తదితర కళాశాలలకు గత నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపులు నిలిచిపోవడంతో వాటి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. సుమారు రూ.8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయినట్లు చెప్పుకొంటున్నారు. దీంతో పలు కళాశాలల మేనేజ్మెంట్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయాయన్న ప్రచారం సాగుతోంది. కళాశాలలను నడపలేక వాటి యాజమాన్యాలు చేతులెత్తేస్తున్నారు. లెక్చరర్లకు, సిబ్బందికి జీతభత్యాలు చెల్లించలేని స్థితికి చేరుకున్నారు. బకాయిలు రిలీజ్ కాకపోవడంతో చేసిన అప్పులు కుప్పలుగా పెరిగి అనేక కళాశాలలు మూతపడ్డాయి.

### విద్యార్థులు ఆగమాగం..

ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడింది. ఫీజు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇచ్చేది లేదంటూ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తెగేసి చెప్పడంతో నిరుపేద విద్యార్థులు ఆగమాగం అవుతున్నారు. అటు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోలేక, ఇటు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నర్సంపేటకు చెందిన ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుకున్న విద్యార్థినికి ఇటీవల ప్రభుత్వం ఉద్యోగం రావడంతో తనకు సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ ఎంత ప్రాధేయ పడినప్పటికీ యాజమాన్యం ససేమిరా అన్నారు. కొంత మొత్తం డిపాజిట్ చేస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ మొండికేయడంతో చేసేది లేక తెలిసిన వారి వద్ద అప్పుచేసి కళాశాలలో డిపాజిట్ చేశారు. ఇలాంటి పరిస్థితి అనేక కళాశాలల్లో నెలకొందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అయితే ఫీజు రీయింబర్స్ మెంట్ నిలిపివేతతో ఎక్కువగా పేద, మధ్య తరగతి విద్యార్థులే నష్టపోవాల్సి వస్తోందంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు అండగా నిలవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



# పోలీసుల పట్ల గౌరవం పెంచాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ వాయిస్, క్రైం :** ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ, మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన శివ కుమార్, వి.నర్సయ్య, వి.చంద్రమౌళి, ఆర్.ఎస్.శర్మ, సాంబయ్య శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై సీపీ నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని సూచించారు.

# ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు రూ.205 కోట్లు

- వరంగల్ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ నగర అభివృద్ధికి దోహదపడే మామునూర్ విమానాశ్రయ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భూసేకరణ నిమిత్తం రూ.205 కోట్లు విడుదల చేస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. విమానాశ్రయ ఏర్పాటుకు సాంకేతిక అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిమితిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిధులు విడుదల చేయడం ద్వారా తన నిబద్ధతను మరోసారి చాటుకుందన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఫామ్ 60, 61పై అవగాహన

- బులియన్ మర్చంట్ అసోసియేషన్
- ఆధ్వర్యంలో నిర్వహణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ బులియన్, జ్యువలరీ, డైమండ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక గ్రాండ్ లో ఫామ్ 60, 61పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కుచెందిన ఆదాయపన్ను శాఖ ఇంటెలిజెన్స్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన రామ్ కుమార్, సాయిరాం ఫామ్ 60, ఫామ్ 61, పాన్ కార్డు వెరిఫికేషన్ గురించి అవగాహన కల్పించారు. ఫామ్ 61, పాన్ కార్డ్ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ప్రతి కస్టమర్ నుంచి వ్యాపార లావాదేవీలు జరపడానికి కావలసినటువంటి సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బులియన్ మర్చంట్ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గుండు శ్రీనివాస్, తెలంగాణ బులియన్ మర్చంట్ జాయింట్ సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు పడిశాల నాగరాజు, కార్యదర్శి మున్నాతి రాజేష్, కోశాధికారి నాళ్ల సతీష్, సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు అందజేశారు.

# భద్రకాళి ఆలయానికి పోటెత్తిన జనం

- శ్రావణ శుక్రవారం కావడంతో తరలి వచ్చిన భక్తులు
- కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రావణ మాసం మొదటి శుక్రవారం కావడంతో భక్తులు శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు దేవాలయానికి పోటెత్తారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ఒడిబియ్యం పోసి చీరలు సమర్పించారు. ఉదయం నుంచే అమ్మవారి దర్శనమునకు భక్తులు బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు, ప్రసాద వితరణ ఏర్పాట్లను దేవాలయ చైర్మన్ డాక్టర్ బి.శివసుబ్రహ్మణ్యమ్, ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శేషుభారతి , ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, గాండ్ల స్రవంతి, ఓరుగంటి పూర్ణచందర్, పాలడుగల ఆంజనేయులు, బింగి సతీష్ లు పర్యవేక్షించారు. అమ్మవారిని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ కు ఆలయ ధర్మకర్తలు ఘనస్వాగతం పలికారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అదేవిధంగా అమ్మవారిని తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ మీడియాకు మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ ఓఎస్డీ ఎంకె.రెహమాన్ దర్శించుకున్నారు. వీరి వెంట పిన్న శివకుమార్ తదితరులు ఉన్నారు.

# డీసీసీబీ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం

◆ ఆర్థిక లావాదేవీలపై సమీక్ష
◆ హాజరైన మార్నెనీ రవీందర్ రావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన బ్యాంక్ ఆర్థిక లావాదేవీలు, టర్నోవర్లు, జిల్లాలోని డీసీసీబీ బ్యాంకుల పనితీరు, పురోగతిపై సమీక్షించారు. గత పాలకవర్గ సమావేశం నాటి నుండి జరిగిన ఆర్థిక లావాదేవీలు, రుణాల మంజూరును అనుసరించి, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ పురోగతిని పరిశీలించి, తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్లు హరిప్రసాద్, జగన్ మోహన్ రావు, రాజేశ్వర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మాడుగుల రమేష్, దొంగల రమేష్, నాయిని రంజిత్, ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, యాదగిరి రెడ్డి, నర్సింగ రావు, శ్రీనివాస్, రవిరాజు, మురళి, ప్రొఫెషనల్స్ డైరెక్టర్ నరేందర్, ప్రదీప్ చందర్, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, సీఈఓ వజీర్ సుల్తాన్, జీఎం ఉషాశ్రీ పద్మావతి, టీజీ క్యాబ్ జీఎం లత, డీజీఎం అశోక్, ఏజీఎం మధు, గొట్టం స్రవంతి, రాజు, గంప స్రవంతి, కృష్ణమోహన్, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు:** పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు సముద్రాల మానస సురేష్ నూతన గృహ నిర్మాణ పనులను మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజులు కలిసి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు త్వరగా పనులు ప్రారంభించి, బెడ్‌లెవెల్ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి బిల్లులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ మాజీ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, పాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, మైనారిటీ అధ్యక్షుడు ఎండీ ఖాజా, మండల ప్రధాన కార్యదర్శి వెల్దె వెంకటేశ్వర్లు, నాయకులు చిదిరాల శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, 3మెన్ కమిటీ సభ్యులు మార్త కేదారి, వడ్డేపల్లి వేణు, వడ్డేపల్లి ప్రసాద్, ఇతర కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 27న మొగుళ్ళపల్లిలో కేటీఆర్ పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన గండ్ర రమణారెడ్డి



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఈ నెల 27న భూపాలపల్లి నియోజకవర్గానికి రానున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ముందుగా మొగుళ్లపల్లి మండలం, ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు, దివంగత మాజీ సర్పంచ్ కొడారి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. అనంతరం మొగుళ్లపల్లిలోని లక్ష్మి సాయి గార్డెన్స్‌లో మండల ముఖ్య నాయకులతో కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు, కార్యకర్తల సమీకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నమిండ్ల శ్రీనివాస్‌కు సన్మానం




**వరంగల్ వాయిస్, కాజీపేట:** టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా నమిండ్ల శ్రీనివాస్ ను 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, అంబేడ్కర్ ఫొటోను బహూకరించి ఘనంగా సన్మానించారు.

# పిల్లలకు స్వర్ణామృతం పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ:** హెడ్గేవార్ సేవా సమితి వరంగల్ ఆధ్వర్యంలో, పుష్యమి నక్షత్రం సందర్భంగా శుక్రవారం కాశీబుగ్గలోని రంగనాయక స్వామి దేవాలయం వద్ద ఒక సంవత్సరం నుంచి 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు స్వర్ణ బిందు స్వర్ణామృతం పంపిణీ చేశారు. ఈ స్వర్ణామృతం తీసుకోవడం వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి, రోగనిరోధక శక్తి పెంపుదల, దగ్గు, జలుబు నివారణ, జీర్ణశక్తి మెరుగుదల, ఎదుగుదల వంటి అనేక ప్రయోజనాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్గేవార్ సేవా సమితి సభ్యులు అల్లుజు వెంకటేశ్వర్లు, లక్ష్మీపతి, తౌటం తిరుమల్, వడిచర్ల లక్ష్మణ్, సముద్రాల పరమేశ్వర్, హరీష్, శివ, సుమన్ పాల్గొన్నారు. వీరంతా కలిసి దాదాపు 150 మంది పిల్లలకు ఈ స్వర్ణామృతాన్ని అందజేశారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఇదే విధంగా స్వర్ణామృతాన్ని పంపిణీ చేస్తామని సమితి సభ్యులు తెలియజేశారు.

# వరంగల్ ట్రాఫిక్ సీఐగా సుజాత బాధ్యతలు స్వీకరణ




**వరంగల్ వాయిస్, వరంగల్:** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా కె. సుజాత బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌స్పెక్టర్ సుజాత కాజీపేట ట్రాఫిక్, షీ టీమ్, పలు ఇతర పోలీస్ స్టేషన్లలో పని చేశారు. ఇక్కడ పనిచేసిన ఇన్‌స్పెక్టర్ రామకృష్ణను వీఆర్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాతకు ట్రాఫిక్ సిబ్బంది, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆల్ ఆఫీసర్స్ బీ అలర్ట్

ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో, మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి నష్టం, కష్టం రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. సీరోల్ మండలం ఉప్పరిగూడెంలో జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన, పలువురు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తు చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలకు దూరంగా ఉండాలన్నారు. ఇది సీజనల్ వ్యాధులు వ్యాపించే సమయం కాబట్టి, పరిసరాల పారిశుద్ధ్యం, నీటి పరిశుభ్రత, ఆహార పరిశుభ్రత వంటివి ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు.

# ఏఐఎస్‌బీ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్బీ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏఐఎస్ బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ హనుమకొండ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా హకీమ్ నవీద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నప్పటికీ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందించడంలో అలసత్వం వహిస్తోందని ఆయన విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ కళాశాలల్లో నెలకొన్న మౌలిక వసతులను కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

● మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ఒకటో వార్డు ఎస్సీ కొత్త కాలనీలో మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ శుక్రవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యల గురించి ఆయన కాలనీవాసులతో మాట్లాడి తెలుసుకున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ తమ ప్రాంతంలో డ్రైనేజీలు తీయడం లేదని, ఇంటింటి చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటో, ట్రాక్టర్ చాలా రోజుల నుంచి రావడం లేదని ఫిర్యాదు చేశారు. శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని వారు మాజీ కౌన్సిలర్‌ను కోరారు. దీనిపై స్పందించిన మడికొండ సంపత్ కుమార్, శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కమిషనర్‌ను కోరారు. వర్షాకాలం దృష్ట్యా, కాలనీవాసులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. బ్లీచింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు జరిగేలా చూడాలని కమిషనర్‌ను కోరినట్లు మాజీ కౌన్సిలర్ తెలిపారు.

# శ్రావణ మాస ఉత్సవాలు ప్రారంభం



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండల కేంద్రంలోని పంచలింగాల శ్రీ పార్వతి సమేత మహాదేవ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రావణ మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు వేదమంత్రాల మధ్య ఉత్సవాలను ప్రారంభించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాదేవ స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్వతి అమ్మవారికి నిర్వహించిన ఒడిబియ్యం కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వచనూరు శరత్ శర్మ, శ్రావణ్ శర్మ మాట్లాడుతూ శ్రావణమాసం అంతా కూడా ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. ప్రతి సోమవారం స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకాలు, శుక్రవారం అమ్మవారికి ఒడిబియ్యం, లలితా సహస్రనామ పారాయణం, కుంకుమ పూజలు వంటి విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, జనగామ:** శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా జనగామలోని ఉమామహేశ్వర దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుభోదయం పూజా కార్యక్రమంతో ప్రారంభమై, అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, గాజులు, ఒడిబియ్యం సమర్పించారు. పూజల అనంతరం అమ్మవారికి సమర్పించిన నైవేద్యాన్ని భక్తులకు తీర్థప్రసాదాలుగా అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో రామిని అనురాధ, సౌమ్య, ఉమా, హైమా, రాణి, రేణుక, స్వాతి, జ్యోతి, రమ, మహాలక్ష్మి, రవి, నర్సింగరావు, ప్రకాష్, శ్రీకాంత్, అరుణ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# శ్రావణమాస బోనాలకు ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** వరంగల్ 27వ డివిజన్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయం (స్టేషన్ రోడ్డు), అబ్బానికుంట నల్ల పోచమ్మ ఆలయాల్లో ఈ నెల 30న కుమ్మరి కులస్తులచే తొలి బోనం సమర్పించనున్నారు. ఈ బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికను స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎంతో వైభవంగా నిర్వహించుకునే శ్రావణమాస బోనాల సందర్భంగా మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశానుసారం కార్పొరేషన్ వారు అన్ని దేవాలయాలకు రంగులు వేయడం, విద్యుత్ దీపాలను అమర్చడంతో పాటు నీటి సౌకర్యం, క్యూలైన్లు, నిర్మాణ మరమ్మతులు చేయించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. గతంలో కంటే ముందస్తుగా అన్ని పనులు చేయిస్తూ సర్వ సౌకర్యాలు కల్పిస్తున్నారని ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి చరణ్, ఓరుగంటి చిరంజీవి, ఓరుగంటి కుమార్, ఉపేందర్, వీరలక్ష్మి, మల్లికార్జున్, సాగర్, బజరంగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ప్రయోగశాల

## ● వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, వరంగల్:** విద్యార్థులు విద్యా విధానాలను అలవర్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. శుక్రవారం మమ్నూర్ పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో పీఎం శ్రీ నిధి ద్వారా రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించిన కృత్రిమ మేధో ఆధునిక సాంకేతిక నైపుణ్యాభివృద్ధి (సంకల్ప్) ల్యాబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యాలయానికి ముఖ్య అతిథిగా చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు ప్రిన్సిపాల్ పూర్ణిమ, ఎన్‌సీసీ స్కౌట్ గైడ్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు పీఎం శ్రీ పాఠశాలల్లో





ప్రత్యేకమైన ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్‌లో విద్యార్థులు రోబోటిక్స్, ఐఓటీ, బేసిక్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రెన్యూవబుల్ ఎనర్జీ సిస్టం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని కోరారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా సంభాషించి, ఇష్టపూర్వకంగా చదివి భావిభారత పౌరులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఉత్తేజపరుస్తూ, భయాన్ని, సంకోచతత్వాన్ని వీడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం "ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా విద్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణిమ, సురేష్ రామలింగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు

## నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం:** కాకతీయుల కళాక్షేత్రం, చారిత్రక ప్రాశస్త్యం కలిగిన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం (కోటగుళ్లు) శ్రావణమాస ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ శుక్రవారం నుంచి ఆగస్టు 23 వరకు ఆలయంలో ఈ ఉత్సవాలు జరగనున్నాయి. పవిత్రమైన శ్రావణమాసం సందర్భంగా, ప్రతి సోమవారం, శుక్రవారం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వర స్వామికి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రత్యేక దినాల్లో స్వామివారిని పట్టు వస్త్రాలతో అలంకరించనున్నారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించనున్నారు. నెలరోజుల పాటు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

# తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షుడిగా బొజ్జం రమేష్ పటేల్

**వరంగల్ వాయిస్, పరకాల :** బొజ్జం రమేష్ పటేల్ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. శుక్రవారం వేములవాడలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొజ్జం రమేష్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులకు, సంఘం ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదారం పీఏసీఎస్ చైర్మన్ పల్లెల లింగమూర్తి, మండల నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# శ్యామ్ కుటుంబానికి కొండా దంపతుల ఆర్థిక సహాయం



వరంగల్ వాయిస్, వరంగల్: సీనియర్ ప్రెస్ ఫోటోగ్రాఫర్ శ్యామ్ సతీమణి ఇటీవల అకాల మరణం చెందిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు, వారు పంపిన రూ.50,000 ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ శ్యామ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు సిద్ధం రాము, మేడిది మధుసూదన్, బాసాని శ్రీనివాస్, పగడాల సతీష్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# ఉద్యోగుల మహాధర్నాను విజయవంతం చేయండి

## రామ రాజేష్ ఖన్నా పిలుపు



**వరంగల్ వాయిస్, వరంగల్:** హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో శనివారం నిర్వహించనున్న నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ఎం) కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ నాలుగో తరగతి ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పని చేస్తున్న ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నాలుగో తరగతి ఉద్యోగులంతా రేపు ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ముందు జరిగే మహాధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మేనేని సుగుణ దశదిన కర్మ

## హాజరైన వొడితల ప్రణవ్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** మేనేని సత్యనారాయణ రావు సతీమణి మేనేని సుగుణ ఇటీవల మరణించగా శుక్రవారం హైదరాబాద్‌లోని కృష్ణ కన్వెన్షన్‌లో వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ హాజరయ్యారు. వారు స్వర్గీయులు మేనేని సుగుణ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు.

# వైద్య సేవలో ఎంసీహెచ్ తీరు బాగుంది

- సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి
- ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు




**వరంగల్ వాయిస్, జనగామ:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి, సెక్రటరీలు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా, శుక్రవారం ప్రత్యేక అధికారి చంపక్ హిల్స్‌లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎంసీహెచ్ లో అందుతున్న వైద్య సేవలను, వివిధ విభాగాల పనితీరును ప్రత్యేక అధికారికి వివరించారు. ముందుగా ఓపీ, చిన్న పిల్లల వార్డులను పరిశీలించి, ఎంత మంది చిన్నారులు వైద్యం పొందుతున్నారు, ఏ సమస్యలతో వచ్చారు అని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులను, వారి తల్లిదండ్రులను కలిసి ఏ సమస్యతో వచ్చారు, ఎక్కడి నుండి వచ్చారు, ఎన్ని రోజుల నుండి వైద్యం తీసుకుంటున్నారు, సమయానికి మందులు ఇస్తున్నారా, డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా అని అడిగారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రోగుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ పిల్లలకు జ్వరం రావడంతో ఇక్కడికి తీసుకొచ్చామని, అడ్మిట్ అయినప్పటి నుండి మంచి వైద్యం అందడంతో తమ పిల్లలు త్వరగా కోలుకున్నారని, సమయానికి మందులు, భోజనం ఇస్తున్నారని ప్రత్యేక అధికారికి, కలెక్టర్‌కు వివరిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంసీహెచ్ కు సంబంధించిన వివిధ విభాగాల వైద్యులు, సిబ్బందితో ప్రత్యేక అధికారి, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. టీబీ ముక్త భారత్ అభియాన్ కింద ప్రతీ ఇంటికి వెళ్లి స్క్రీనింగ్ చేస్తున్నారని, ఇప్పటి వరకు 40 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందులో 54,148 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. 3469 ఎక్స్-రేలు, తెమడ పరీక్షలు 498, Cy-TB పరీక్షలు 677 మందికి చేయడం జరిగిందన్నారు. అలాగే పక్కాగా ఫీవర్ సర్వే కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. మల్లిఖార్జున రావు (డీఎంహెచ్ఓ), డాక్టర్ నాగమణి (ప్రిన్సిపల్ జీఎంసీ), డాక్టర్ రాజలింగం (మెడికల్ సూపరింటెండెంట్), ప్రోగ్రాం ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

### జనగామకు "బతుకమ్మ కుంట" స్పెషల్ అట్రాక్షన్..

జనగామ పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు దాదాపు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, తుది దశకు చేరుకున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రూ. 1.50 కోట్లతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, ఈ మేరకు బతుకమ్మ కుంటను పంచతంత్ర థీమ్‌తో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి, పట్టణ వాసులకు బతుకమ్మ కుంటను వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న హైదరాబాద్‌లో మహా గర్జన



**వరంగల్ వాయిస్, దామెర :** మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ మండల ఇంచార్జి గోవింద రవి కుమార్ అధ్యక్షతన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల చేయూత పెన్షన్ దారుల గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంఆర్‌పీఎస్ ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ, ఎంఎస్‌పీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేంద్ర మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బండారి సురేంద్ర మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, బీడీ కార్మికుల చేయూత ఆసరా పెన్షన్లను రూ. 2,000 నుండి రూ. 6,000 వరకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల సాధన కోసం ఆగస్టు 13న హైదరాబాద్‌లో లక్షలాది మందితో నిర్వహించే వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల మహా గర్జన సభను విజయవంతం చేయడానికి, హనుమకొండ జిల్లా కేంద్రంలో వికలాంగుల చేయూత పెన్షన్దారుల జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పీఎస్ వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. కాబట్టి, ప్రతి గ్రామం నుంచి 100 మందికి తగ్గకుండా వికలాంగులు, చేయూత పింఛన్ దారులందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) గ్రామ కమిటీ తరపున నల్ల రజిత (వీహెచ్ పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు), ఉపాధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి వంగ చేరాలు, కార్యదర్శి సరోజన చిన్నమ్మ, సహ కార్యదర్శి శ్రీను చంటి, ప్రచార కార్యదర్శి వేల్పుల బాబు మల్లేశం, చేయూత పెన్షన్ దారుల కమిటీ అధ్యక్షులు మెంట రవి, ఉపాధ్యక్షులు జక్కుల చేరాలు, వంగ చిన్నయ్య కన్నయ్య, నలబోయిన రమేష్, దాడిగం అమ్మమ్మ, దానమైన రమ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, కొడకండ్ల శ్రీను, గ్రామ కమిటీ బాధ్యులు, చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

- దామెర పీహెచ్‌సీలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, దామెర:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య శుక్రవారం దామెరలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన ఓపీ, ల్యాబ్, ఫార్మసీ విభాగాలను పరిశీలించారు. టీ హబ్ శాంపిల్స్ పంపించే వివరాలు, ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందులు, ఏఆర్ వీ, ఏఎస్ వీ వ్యాక్సిన్‌ల వివరాలు, వ్యాధి నిరోధక టీకాల వివరాలు, వాటి స్టాకు లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం, పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న కళాజాత బృందం ప్రచారాన్ని పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలు, వర్షాకాల వ్యాధులు, దోమలు, ఈగల వల్ల వచ్చే వ్యాధులు, కలుషిత ఆహార పదార్థాల వల్ల వచ్చే వ్యాధుల గురించి వారు ప్రజలకు అందిస్తున్న అవగాహన కార్యక్రమాలను తెలుసుకున్నారు. అనంతరం సిస్టర్లు, ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న డ్రై డే, ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జబ్బు వచ్చిన తర్వాత బాధపడటం కన్నా రాకముందే జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని ప్రజలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ మహేందర్, హెల్త్ సూపర్ వైజర్ శ్రీకాంత్, హెల్త్ అసిస్టెంట్లు వెంకటేశ్వర్లు, సుధీరేందర్, సిస్టర్లు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కళాజాత బృందం, స్థానికులు పాల్గొన్నారు.

# బీరప్ప గుడి నిర్మాణానికి వంశీధర్ రెడ్డి ఆర్థిక సహాయం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** హైదరాబాద్‌లోని తన వ్యక్తిగత కార్యాలయంలో లింగాలగణపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి వంశీధర్ రెడ్డిని కుందారం గ్రామానికి చెందిన కురుమ సంఘం కుల సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప గుడి పనుల వివరాలపై చర్చించారు. వారి విజ్ఞప్తి మేరకు గుడి నిర్మాణానికి తన వంతుగా రూ.50,116 ఆర్థిక సహాయాన్ని గుడి వంశీధర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర నరసయ్య (మాజీ ఎంపీటీసీ), చిట్ట యాదగిరి, చిర్ర సంపత్, చిర్ర కుమార్, చిర్ర రాజు, చిర సంపత్, చిర యాకన్న, చిర్రా నరసయ్య, చిర యాదగిరి, చిర్రా యాదగిరి, గుగ్గిళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోరికొత్తపల్లి నూతన ఎస్సై దివ్యకు సన్మానం



**వరంగల్ వాయిస్, గోరికొత్తపల్లి:** మండలంలోని నూతన పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సాకపురం దివ్యను ఉమ్మడి రేగొండ మండల యూత్ ఉపాధ్యక్షులు జూపాక అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. నూతన మండలానికి మొట్టమొదటి ఎస్సైగా, పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై దివ్యను వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపల్లి యూత్ అధ్యక్షులు బోయిన తిరుపతి, బాలయ్యపల్లి యూత్ అధ్యక్షులు తోట్ల శివకుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొమ్మకంటి అజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- హనుమకొండ డీఈవో వాసంతి



**వరంగల్ వాయిస్, నడికూడ:** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని హనుమకొండ డీఈఓ వాసంతి అన్నారు. శుక్రవారం నడికూడ మండలంలోని రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నూతి వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను మెరుగుపరచడానికి నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రంథాలయం, ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం, బోధన, బోధనాభ్యాసాల సామర్థ్యాల గురించి, పాఠశాలలో నిర్వహించాల్సిన రికార్డుల గురించి ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి నిర్వాహకులు, విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ల్యాబ్, గ్రంథాలయాన్ని కూడా ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే. హనుమంతరావు, ఏఎంఓ బండారి మన్మోహన్, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7న గోవాలో జాతీయ ఓబీసీ మహాసభ

- వరంగల్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపు
- మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి, బీసీ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించడానికి ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈ సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి బీసీ సంక్షేమ సంఘం నాయకులను భారీ ఎత్తున తరలించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండలోని హరిత హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో జాతీయ ఓబీసీ మహాసభ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరీ రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీసీ సంఘాలుగా తాము చేసిన మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో కులగణనకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించి 2026లోనే కులగణనను పూర్తి చేయాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసి కులగణన ఆధారంగా జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకే కల్పించాలని రవికృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన విద్యా, ఉద్యోగాలలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని, దీనిని సరిదిద్దే బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు. సామాజిక రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి విధించి, బీసీలపై క్రిమిలేయర్ విధించి, బీసీ రిజర్వేషన్లకు గండి కొడుతున్న ప్రభుత్వాలు, అగ్రవర్ణ పేదల పేరుతో రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎలాంటి కమిషన్ సిఫార్సులు లేకుండా రాత్రికి రాత్రే 48 గంటల్లోగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చి, బీసీ రిజర్వేషన్లను మాత్రం జనాభా దామాషా ప్రకారం పెంచడానికి 9వ షెడ్యూల్లో మాత్రం చేర్చడం లేదని ఆయన మండిపడ్డారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన బీసీలకు రావాల్సిన ఉద్యోగాలను 10 శాతం ఉన్న అగ్రవర్ణాల వారు 50 శాతం తన్నుకు పోతున్నారని, 56 శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం 20 శాతం కూడా దక్కడం లేదన్నారు. "ఈ దేశం ఎవరిది? ఉత్పత్తి ఎవరిది? సంపద ఎవరిది?" అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ దేశంలో సగ భాగానికి పైగా ఉన్న బీసీలు సంపద సృష్టిస్తే, అర శాతం కూడా లేని అగ్రవర్ణాలు అధికారంలో ఉండి ఆ సంపదను దోచుకుంటున్నారన్నారు. "ఈ దేశం మనది, ఈ దేశ సంపద మనది, ఈ దేశానికి మన శ్రమ ద్వారా సకల ఉత్పత్తులు చేసేది బీసీలే అనేది జగమెరిగిన సత్యం" అని అన్నారు. 60 శాతం ఉన్న తాము రాత్రనకా, పగలనకా ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని రక్తాన్ని చెమటగా మార్చి, ఈ దేశాన్ని బతికిస్తుంటే, పిడికెడు శాతం లేని వాళ్లు సర్వ సంపదను, తమ శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. ల్యాండ్, సాండ్, వైన్, మైన్, ఐటీ, సినిమా, పరిశ్రమలు, కాంట్రాక్టులు అగ్రవర్ణాలకైతే.. బీసీలకు ఏమో సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, రాయితీలు ఇస్తూ బీసీలను మత్తులో ఉంచుతూ మోసం చేస్తున్నారన్నారు. ఇకపై అగ్రవర్ణాల కుట్రలను సాగనివ్వమని, గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ ద్వారా "ఓటు మాదే.. సీటు మాదే.. ఢిల్లీ పీఠం మాదే" అనే నినాదంతో ముందుకు వెళ్లనున్నట్లు రవికృష్ణ గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్, జిల్లా నాయకులు కాసగోని అశోక్, పాండవుల సురేందర్, తేళ్ల కిషోర్, కోలా ప్రతాప్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, తంగళ్లపెల్లి రమేష్, బింగి నాగరాజు, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజా దేవి, బీసీ జిల్లా మహిళా నాయకురాళ్లు తంగళ్లపల్లి అరుణ, బూర్గుల ప్రమదా దేవి, తేళ్ల సుగుణ, కొల్లూరి మానస, కాన్ రాజ్ స్వరూప, బొల్లు లలిత, సూత్రపు కవిత పాల్గొన్నారు.

# రవాణా సహాయానికి దాతలకు విజ్ఞప్తి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి:** మండలంలోని బూర్గుమల్ల పాఠశాల విద్యార్థులు రోజువారీ పాఠశాలకు వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రవాణా సౌకర్యాలు లేకపోవడంతో, వారు పాఠశాలకు చేరుకోవడానికి 3-4 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తోంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి విద్యార్థులకు రవాణా సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఎక్కువ దూరం ఒంటరిగా ప్రయాణించాల్సిన చిన్న పిల్లల భద్రత గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. రవాణా సౌకర్యాలు కల్పిస్తే తమ పిల్లలకు సౌకర్యంగా ఉంటుందని వేడుకుంటూ, దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

# ప్రజల 'సొంతింటి కల' నెరవేరుస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, పరకాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ప్రజల "సొంతంటి కల" నెరవేరుతోందని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు, పరకాల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు బుడగ జంగాల కాలనీలో కొండపల్లి మంగ-చందు దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి శుక్రవారం ముగ్గు వేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, నల్లెల అనిల్ కుమార్, ఏకు రాజు, దార్నా వేణు, నాయకులు సాదు రఘువీర్, సిరిగిరి మల్లేష్, రెండ్ల సంపత్ కుమార్, బొచ్చు శ్రీను, మౌటం గణేష్, మౌటం చందు, పాస్టర్ సిల్వన్, పాస్టర్ సమ్మయ్య (పాల్), తెలకలపల్లి సోమేశ్వర్, లక్ష్మి, రమణ, శివకృష్ణ, సమ్మక్క, కవిత, శారద, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం బుద్ధారం గ్రామంలో ఇటీవల మరణించిన నల్లబెల్లి దేవేందర్రావు చిత్రపటానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషిధర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి, మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగురాలి కుటుంబానికి చేయూత




**వరంగల్ వాయిస్, మట్టెవాడ:** వరంగల్ నగరంలోని మట్టెవాడ జ్యోతి కాలనీకి చెందిన బోలిశెట్టి సక్కు చిన్న వయసులోనే భర్తను కోల్పోయి, పిల్లల పోషణ భారంగా మారింది. దివ్యాంగురాలైన ఆమె ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గుర్తించిన మన సనాతన హిందూ సేవా సమితి, తమ 91వ సేవా కార్యక్రమంలో భాగంగా ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలను అందించింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, గంగిడి ధర్మారెడ్డి, మంద యాకుబ్ రాజ్, బెలిదె రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శనిగరం దేవుని చెరువు గండి మరమ్మతు



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని శనిగరం గ్రామంలో దేవుని చెరువు కట్టపై పడిన గండిని మరమ్మతు చేసే పనుల్లో యువజన కాంగ్రెస్ కమలాపూర్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ అధికారులతో కలిసి పాల్గొన్నారు. మరమ్మతు పనులు పూర్తయిన అనంతరం, చెరువు కట్ట మొత్తం అధికారులతో సమీక్షించి, తగు చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వరికోలు వెంకట్రాజం, వరికోలు సతీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ పోశాలు, బండి బుచ్చయ్య, ఉజ్జేతుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**వరంగల్ వాయిస్, హుజూరాబాద్:** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కౌశిక్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసనకు దిగాయి. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటా" అని నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి గెలిచి, ఇప్పుడు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రిని అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలాంటి మాటలు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



# లక్ కోసం ఎదురుచూపు

తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెరట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టేన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ– ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.





# వార్ -2 ట్రైలర్ విడుదల

## అదరగొట్టిన ఎన్టీఆర్, హృతిక్

జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్–2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు– కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీజర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ –టైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా టైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ –టైలర్ పై బాగానే కనిపిస్తోంది. ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ– పడుతోంది.

# రిటైర్ అయ్యాక డ్రైవర్‌గా మారుతా

## నటుడు ఫహాద్ ఫాజిల్ ఆసక్తికర విషయం వెల్లడి


నటుడిగా రిటైర్ అయ్యాక బార్సిలోనాలో ఊబర్ డ్రైవర్‌గా బతికేస్తానని నటుడు ఫాజిల్ అన్నారు. తాజాగావడివేలుతో కలిసి 'మారీశన్' అంటూ కామెడీ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. నేను సరదాగా చెప్పడం లేదు. జనాలను వారి గమ్యస్థానాలకు తీసుకువెళ్లడం కంటే మంచి విషయం ఏముంటుంది. అది నా దృష్టిలో చాలా గొప్ప పని. డ్రైవింగ్ అంటే నాకెంతో ఇష్టం. అది నాకు ఎప్పుడూ బోర్ కొట్టదు. అందుకే రిటైర్ అయిన తర్వాత స్పెయిన్‌లోని బార్సిలోనా వెళ్లి అక్కడ ఉబర్ డ్రైవర్‌గా వర్క్ చేస్తానని చెప్పారు.






# తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ

చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు– కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది.



# నగరాన్ని ముంచెత్తిన వాన

- భారీ వర్షంతో తీవ్ర ఇబ్బందులు
- లోతట్టు ప్రాంతాల్లో ఇన్ స్పెక్టర్ రమేష్ పర్యటన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్, హనుమకొండ జిల్లాల్లో శుక్రవారం వర్షం దంచి కొట్టింది. ఉదయం నుంచే చిరు జల్లులు కురిసినప్పటికీ మధ్యాహ్నం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. దీంతో హనుమకొండ, కిషన్ పుర, నయీంనగర్, కేయూసీ, రెడ్డి కాలనీ, కాకాజీ కాలనీ, హనుమకొండ బస్టాండ్ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా హనుమకొండ బస్టాండ్, కాకాజీ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడంతో వర్షం నీరుతో పాటు పక్కనే ఉన్న సులబ్ కాంప్లెక్స్ నీరు, కాలువల్లో ప్రవహిస్తున్న మురుగు నీరు రోడ్లపైకి రావడంతో ప్రయాణికులు, అంబులెన్స్, రోగులు స్థానికులు పడరాని పాట్లు పడ్డారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని స్థానికులు ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేదని మండిపడుతున్నారు. కాలువల ద్వారా వచ్చే మురుగు నీరు, మరుగుదొడ్ల నుంచి వచ్చే నీరు రోడ్లపై ప్రవహించడంతో విష జ్వరాలు వచ్చి రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ప్రభుత్వ కళాశాలలు, ప్రైవేట్ కళాశాలలు ఉండడంతో మురుగు నీటి ద్వారా ఈగలు, దోమలు చేరి విద్యార్థులను అనారోగ్యం పాలు చేస్తున్నాయన్నారు. రోగల బారిన పడకుండా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**లోతట్టు ప్రాంతాల సందర్శన..**

మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాలను ఇన్ స్పెక్టర్ బొల్లం రమేష్ సందర్శించారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. ఈ సందర్భంగా పలు జాగ్రత్తలు చెప్పారు. అత్యవసర పరిస్థితిలో తమను సంప్రదిస్తే వెంటనే సహాయక చర్యలు చేపడతామని మిల్స్ కాలాని ఇన్ స్పెక్టర్ బొల్లం రమేష్ భరోసా కల్పించారు.

## 27న భూపాలపల్లికి కేటీఆర్

- పార్టీ కార్యాలయంలో స్వాగతం పలుకనున్న నేతలు
- అదే రోజు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ




**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఈనెల 27న భూపాలపల్లికి రానున్నారు. ఆయనకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాగతం చెప్పేందుకు స్థానిక నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే రోజు ఉదయం 10 గంటలకు పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ లో నిర్వహించనున్న కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. పరకాల, నడికూడ మండలాల్లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేయనున్నట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. కేటీఆర్ తోపాటు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, గ్రేటర్ వరంగల్, సంగెం మండలాల బీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ధర్మారెడ్డి కోరారు.

# ఆగస్టు 31న కాకతీయ కళావైభవం

**విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లాలోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో 1985 సంవత్సరంలో 'శ్రీ శాంతి క్రిష్ణ సేవా సమితి' స్థాపించ బడింది. ఆనాటి నుంచి నేటి వరకు మన దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్ లాంటి 54 దేశాలలో మన సంస్కృతీ, సాంప్రదాయాలపై సాంస్కృతిక ప్రదర్శణలను ఇచ్చారు. ప్రపంచంలోనే అత్యధికముగా అంతర్జాతీయ స్థాయి కళా మహోత్సవాలను (1,111 ) నిర్వహించి మన తెలుగు వారి నిండైన సంస్కృతినీ, భరత జాతి కీర్తిని విశ్వవ్యాప్తంగావించారు. తెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు ప్రత్యేక వన్నెతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నేడు 'కాకతీయ కళావైభవం' పేర ప్రపంచ వ్యాప్తంగా కళా రంగంలో విశిష్ట సేవలు అందించిన తెలుగువారిని గుర్తించి అందజేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వారు రెట్టింపు ఉత్సాహంతో కళా సేవలు అందించాలని వారికి విశిష్ట పురస్కారాలను అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈ మహోత్సవాలను హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఆగస్టు 31న నిర్వహిస్తున్నట్లు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారు. కాగా ఈ మహోత్సవాల పోస్టర్లు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలా చారి, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘ గౌరవఅధ్యక్షులు ఎ.పద్మాచారిలచే శుక్రవారం రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ కళా రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 108 మంది తెలుగు కళాకారులకు గౌరవ పురస్కారాలతో ఘనంగా సన్మానించనున్నామని డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారు.



## మత్తు పదార్థాల నివారణకు చర్యలు

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- జిల్లా స్థాయి నార్కోటిక్ అధికారులతో సమన్వయ సమావేశం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా యువతలో చైతన్యం తేవాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ సమీక్షలో జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఇఓ జ్ఞానేశ్వర్, డీడబ్ల్యుఓ రాజమణి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, పోలీస్, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మహిళ స్వశక్తి భవనాలకు మరమత్తులు చేపట్టండి..**

కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్లు (సీఆర్ సీ), మహిళ స్వశక్తి భవనాలకు యుద్ధ ప్రతిపాదికన మరమత్తులు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. నియోజక వర్గ పరిధిలోని మెప్మా భవనాల భౌతిక స్థిగతులపై మెప్మా బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ జోనా, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఈఈ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ గణపతి, డీఈలు రాజ్ కుమార్, రంగారావు, డీఎంసీ రేణుక, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులను ఎంపిక చేయండి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇందిర సౌర గిరి జలవికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం గురించి ఐటీడీఏ, వ్యవసాయ, ఉద్యాన, గిరిజన సంక్షేమ, డీఆర్డీఏ, అటవీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం నిర్దేశిత లక్ష్యం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, పథకం ద్వారా లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనాల గురించి సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ప్రభుత్వం ఈ పథకం కింద హనుమకొండ జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 64 మంది లబ్ధిదారులకు చెందిన 58 ఎకరాల పోడు భూములకు మంజూరు ఇచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం ద్వారా పోడు పట్టాలు కలిగిన గిరిజనులకు 2.20 ఎకరాల భూమి కలిగిన గిరిజన రైతుకు రూ.6 లక్షలతో బోరు, పంపుసెట్టు, 5 లేదా 7.5 హార్స్ పవర్ గల మోటారు, పైపులు, సోలార్ పలకలు ఉచితంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలు ఎంపిక చేసి, కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా కమిటీకి ఎంపిక కోసం అందేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు లబ్ధిదారులకు ఉండాల్సిన 2.20 ఎకరాల భూమి కంటే తక్కువ ఉన్నట్లయితే చుట్టుపక్కల ఉన్న రైతులలో ఇద్దరూ లేదంటే ముగ్గురిని కలిపి ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీటీడీఓ ప్రేమ కళ, డీఆర్డీవో మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com